


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 03 జులై 2025 పేజీలు 05

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


### ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు

# విక్రయిస్తే కఠిన చర్యలు




**వాంకిడి,సూర్య మేజర్ న్యూస్ :** రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల రాయల్ ట్రేడర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించి స్టాకు రిజిస్టర్, నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతుల వ్యవసాయ సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణంలో ధరల పట్టిక, స్టాకు నిలువల పట్టికను షాపు ముందు ప్రదర్శించాలని తెలిపారు. యూరియా, డి. ఎ. పి., ఇతర మందులను అధిక ధరలకు విక్రయించినట్లుగా, ఇతర మార్గాల ద్వారా తరలించినట్లుగా, యూరియా కృత్రిమ కొరతను సృష్టించినట్లుగా ఫిర్యాదులు అందినట్లయితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ( మిగితా...2లో )

### ప్రమాదాల నివారణకు

# పున:రూప కల్పన

**- కొమురం భీం జంక్షన్ పునః రూపకల్పన పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం.**

2లో






### ఎస్సీ,ఎస్టీలను ఆర్థికంగా

# బలోపేతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**- ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఎమ్మెల్యే**



**ఆదిలాబాద్ ,జూలై 2 సూర్య మేజర్ న్యూస్ :** నూతనంగా ఎన్నికైన ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు జిల్లాలోని ఆ సమాజానికి మంచి చేసే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి విభాగం పిసిఆర్ చట్టం 1955, పిఓఏ చట్టం 1989 సమీక్షించేందుకుగాను బుధవారం జిల్లాస్థాయి నిగా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే పాయల శంకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఇందులో భాగంగా ఈనెల 27 2025 నాటికి ఆదిలాబాద్ సబ్ డివిజన్ లో ఎస్సీ, ఎస్టీ పిఓఏ చట్టం యు ఐ కేసులు ఓట్లు డివిజన్ కేసుల వివరాలను, 2025 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీల బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

మిగితా..2లో

# ప్రభుత్వ పాఠశాలలలో

## విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు



**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

**బెల్లంపల్లి, జూలై 02, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్



కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని కన్నేపల్లి మండలం చెర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు తరగతి గదిని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహవంటశాల, వంటశాల ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని, పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు కాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, సిద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థుల పట్టణ సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుకు సంబంధిత ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకోవడంతో పాటు వారికి అందుకున్న మధ్యలో భోజనం, ఇతర వివరాలను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులకు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని తెలిపారు. నిర్మాణ స్థాయికి అనుగుణంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తి అయిన బిల్లులు సంబంధిత అధికారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మిగితా.2లో

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

# పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**


**కెరెమెరి, సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి



అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ స్థితిగతుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో సమస్యాత్మక ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి తగ్గ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్మెంట్ స్థాయి వరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ( మిగితా...2లో )

# ఎస్సీ ఎస్టీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి- జిల్లా కలెక్టర్ రాజార్షి షా

### - ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ఎమ్మెల్యే



మొదటి పేజీ తరువాయి...

అంతకుముందు షెడ్యూల్డ్ కులాల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టంలో ఉన్న విధి విధానాలపై వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులను అభినందిస్తూ సంబంధిత చట్టాల అమలు కోసం సభ్యులు చురుకుగా పని చేయాలని, ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, నేరాలు జరగకుండా చూడాలని, పి సి ఆర్ యాక్ట్ 1955, పి ఓ ఏ యాక్ట్ 1989 పౌర హక్కుల రక్షణ చట్టం 1955 అనుచిత కులముల జనజాతుల చట్టం ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ప్రభుత్వ పథకాలు ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యతనిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్కు అభినందనలు తెలిపారు. అందరి సమన్వయంతో ప్రభుత్వ ఫలాలు అందాల కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ట్రైనీ కలెక్టర్ సలోని,సబ్ కలెక్టర్ యువరాజ్, అడిషనల్ ఎస్పీ సురేందర్రావు, డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...

వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ప్రతి ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీలు చేయాలని,స్టాకు నిల్వల వివరాలను ప్రతి రోజు సమర్పించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం-2025 కార్యక్రమంలో భాగంగా అధికారులు,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున మొక్కలు నాటేందుకు అనువైన వాతావరణం ఉందని,పెద్ద ఎత్తున మొక్కలునాటి వాటిని సంరక్షించాలని తెలిపారు.పండ్లు, మునగ వంటి మొక్కలకు నాటాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కవిత, వ్యవసాయ శాఖ అధికారి, కళాశాల లాస్ట్ ప్రిన్సిపాల్లు,అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ

# పనులు వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

మొదటి పేజీ తరువాయి...

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల న సందర్శించి కళాశాలలో కల్పిస్తున్న మౌలిక వసతులు, త్రాగునీరు, పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని, ప్రయోగశాలలు పరికరాల సహాయంతో ఆచరణాత్మక పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. మండలంలోని హట్టి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలు నాటేందుకు శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండలంలోని ఝరిలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు సంబంధించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ, వంట సామాగ్రి లను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులకు విద్యాబోధన చేశారు. మండలంలోని రింగన్ ఘాట్, కొఠారి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల కొరకు సకల సౌకర్యాలు- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి..

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో అందిస్తున్న త్రాగునీరు సరిగా రావడం లేదని స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా నీటిని పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే నీటిని పరీక్షించి ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించబడిన మూత్రశాలలను వినియోగించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఎత్తు, బరువు, కొలతలు స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో ఆహారం, అవసరమైన మందులు అందించి సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం



టేకులపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులు చేపట్టిన నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను స్వీకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నేపల్లి మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఏపీవో, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదాల నివారణకు

# పున:రూప కల్పన

### - కొమురం భీం జంక్షన్ పునఃరూపకల్పన పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం

**ఆదిలాబాద్ , జూలై 2,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని కొమరం భీమ్ చౌక్లో తరచూ జరుగుతున్న పలు ప్రమాదాల ను దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పునరూప కల్పన చేయాలని నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొమురం భీం జంక్షన్ పునఃరూపకల్పన అంశం పై ఆదివాసీ సంఘ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొమురం భీం విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్ వలన ట్రాఫిక్ నియంత్రణకు సమస్యలు, ప్రమాదాలు ఎక్కువవుతున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మరణించడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.అందుకు విగ్రహాన్ని ఏమాత్రం తాకకుండా, చుట్టూ ఉన్న రౌండ్ జంక్షన్ (ఔటర్ రింగ్) ను తొలగించి, ట్రాఫిక్ సురక్షితంగా నడిచేలా పునఃరూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గత రోడ్ సేఫ్టీ మీటింగ్ లో ఈ అంశంపై చర్చించామని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినప్పటికీ ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు తగ్గడం లేదని,అందుకే ఔటర్ రింగ్ కుదింపు నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.ఆదివాసీ సంఘ నాయకులతో కలెక్టర్ ఈ విషయం పై చర్చించగా వారి వారి అభిప్రాయాలను వారు కలెక్టర్ కు విన్నవించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సురేందర్, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కవ్వాల్ అడవుల్లో

# టేకు చెట్ల నరికివేత

### - ప్రేక్షక పాత్రలో అధికారులు

**జన్నారం, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్ :** కవ్వాల్ అడవుల్లో మళ్లీ చెట్ల నరికివేత ప్రారంభమైంది. కలప స్మగ్లర్లు గుట్టుచప్పుడు కాకుండా విర్రవీగుతున్నారు. పది రోజుల క్రితం ఇంజన్ పల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్లో బోడగుట్ట ప్రాంతంలో స్మగ్లర్లు విలువైన ఆరు టేకు చెట్లను రంపతో కోసి కొన్ని దొంగలను అక్కడే వదిలేసి మరికొన్ని దుంగలను ఇతర ప్రాంతాలకు ఎవరికి అనుమానం రాకుండా తరలించినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ కలప స్మగ్లింగ్ కొందరు అటవీ సిబ్బంది సహాయ సహకారాలు అందించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్షన్లోని సిబ్బంది స్థానికంగా నివాసం ఉండకుండా రాకపోకలు సాగిస్తున్నారని, దీన్ని ఆసరాగా చేసుకున్న స్మగ్లర్లు సిబ్బంది కదలికలను గమనిస్తూ అడవి పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. స్మగ్లర్లకు కొంతమంది సిబ్బంది తోడ్పాటు అందిస్తున్నట్లు ఆ గ్రామానికి చెందిన పలువురు చెప్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. అటవీ అధికారులు అడవి ప్రాంతంలో తిరగకుండా చుట్టూర పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ విధులు ముగించుకుంటున్నారనే ప్రచారం సైతం ఉంది. ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ కారం శ్రీనివాస్ గత కొన్ని నెలల నుంచి ఎవరికి అంతుబట్టని విధంగా సుడిగాలి పర్యటనలు చేస్తూ కలప స్మగ్లింగ్ నిరోధానికి కృషి చేసినప్పటికీ ఒకసారిగా కవ్వాల్ అడవుల్లో చెట్ల నరికివేత జరగడం కలకలం రేపింది. నరికివేతకు గురైన కలప దుంగల విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని అనుమానిస్తున్నారు. స్థానిక ఎఫ్ ఆర్ వో కారం శ్రీనివాస్ ను సంప్రదించగా చెట్లు నరికిన దుంగల విలువ లక్ష 12 వేలు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో స్థానిక ఎఫ్డిఓ రామ్మోహన్ ను సంప్రదించగా చెట్ల నరికివేత తన దృష్టికి వచ్చిందని, కేవలం మూడు చెట్లే నరికినట్లు తెలిసిందని పూర్తి విచారణకు రేంజ్ సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించినట్లు తెలిపారు.

### రైతు భరోసా డబ్బులు

# అప్పు కింద జమ చేసుకోవద్దు

### - ఎమ్మెల్యే పాయల శంకర్.

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు భరోసా డబ్బులను బ్యాంకు వాళ్ళు అప్పు కింద జమ చేసుకోవద్దని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామము లోని బ్యాంకులో రైతుల రైతు భరోసా డబ్బులను అప్పుల కింద జమ చేస్తున్నారన్న



విషయం తెలుసుకుని బ్యాంకును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడి రైతు భరోసా, ఉపాధి హామీ డబ్బులను అప్పుల కింద జమ చేయవద్దని ఇటీవల బ్యాంకర్ల సమావేశంలోని నిర్ణయించారని తెలిపారు. ఇలాంటి చర్యలు తీసుకుంటే సంబంధిత బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే సగం మందికి రైతు లకు రుణమాఫీ కాక, మరోపక్క రుణాలు రాక రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్, ఆశన్న శ్రీకాంత్, అశోక్ సాయి గౌడ్, రాజన్న తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి నాయకులు కార్య కర్తలు

**- బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్**

**నేరడిగొండ: జులై 2 సూర్య మేజర్ న్యూస్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండి సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్యనాయకుల కార్యకర్తల సమావేశంనిర్వహించారు. ఈ సమావేశంలో ఆడే గజేందర్ పాల్గొని మాట్లాడుతూ రేపు హైదరాబాద్‌లో జరుగబోయే గ్రామస్థాయి కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. జరుగబోయ ఎన్నికలను



దృష్టిలో ఉంచుకొని నాయకులు కార్యకర్తలు గ్రామాలలో ఉండి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని ఆడే గజేందర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. పనిచేసే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు.ఈసమావేశం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,వైస్ చైర్మన్ ఆడే వసంత్ రావు, మాజీ జెడ్పటీసీ గొక గణేష్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిత్రే నారాయణ సింగ్. బోథ్ యువజన విభాగం అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి.వివిధ మండల కన్వీనర్ లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసమే షీ టీం

**నస్పూర్, జులై 2, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా షి టీమ్, బుధవారం నస్పూర్ నందు గల సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల లో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన






కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా షి టీమ్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నరేష్ మాట్లాడుతూ, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు, జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి విద్యార్థులకు వివరించినారు. మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించినారు. ఈవ్ టీజింగ్, టి సేఫ్ అప్లికేషన్, తదితర అంశాల గురించి, పోష్ యాక్ట్, సోషల్ మీడియా, దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, తెలియజేశారు. సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల, పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, చెప్పినారు. సోషల్ మీడియా, వల్ల జరుగు నష్టాలు, లాభాల గురించి అవగాహన కల్పించినారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 కి, అయినా, రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఎస్ ఐ హైమ, ఉషారాణి, కానిస్టేబుల్స్ జ్యోతి, శ్రీలత,భరోసా సెంటర్ కో ఆర్డినటర్ విజయ, భరోసా సిబ్బంది, జిల్లా న్యాయ సేవ సమితి సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉత్పత్తి ఉత్పాదకత పై ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి

# ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి

**- జనరల్ మేనేజర్ శ్రీనివాస్**

**శ్రీరాంపూర్, జూలై 02, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం జూన్ మాసంలో సాధించిన ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షించి, జూలై మాసంలో సాధించవలసిన ఉత్పత్తి ఉత్పాదకత పై ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. జూలై మాసంలో వర్షాలు పడే అవకాశం ఉండడం వలన ఉపరితల గనులలో ఉత్పత్తికి ఆటంకం కలుగకుండా వర్షపు నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటికి పంపిస్తూ, సాధించవలసిన ఉత్పత్తిని సాధించడానికి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని, దానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే వివిధ కార్మిక సంఘాలు జూలై 9వ తేదీన సమ్మె రోజున తీసుకోవలసిన చర్యలపై



కూలంకషంగా చర్చించడం జరిగింది. అలాగే శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు సరైన సమయంలో నాణ్యమైన బొగ్గును రవాణా చేయాలని బొగ్గు నాణ్యతే సింగరేణి ముఖ్య ధ్యేయమని గుర్తు చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి పాటుపడాలని సంస్థ పర్యావరణానికి పరిశుభ్రతకు కావలసిన అన్ని సదుపాయాలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం ఎన్. సత్యనారాయణ, ఏజెంట్లు కె. రాజేందర్, శ్రీధర్, రవి కుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వర రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, డీజీఎం ఫారెస్ట్ హరి నారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, వివిధ గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడంలో ఉపాధ్యాయుల సమిష్టి కృషి

**కుబీర్,జూలై 02,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం నిగ్వా గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భైంసా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు జాడే లక్ష్మణ్ గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన అంజలి,ద్వితీయ స్థానంలో నిలిచిన వైష్ణవికి నగదు పారితోషికము ఇవ్వడం జరిగినది.అదేవిధంగా ప్రాథమిక పాఠశాల నిఘ్వా విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ అందజేయడం జరిగినది. పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.విజయ్ కుమార్ గారికి సన్మానించడం.జి.ఓ 317లోభాగంగా సందీప్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రవెల్లి కి మ్యూచువల్ బదిలీపై వెళ్లిన సందర్భాల్లో సన్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎస్ టి యూ టి ఎస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి నాంపల్లి నాగభూషణ్, పాఠశాల ఉపాధ్యాయ బృందము నరసింహచారీ, రాథోడ్ సురేష్, శ్రీనివాస్, పోశెట్టి, రాధా, ముత్తవ్వ, రామలింగం, వసంతరావు పాల్గొనడం జరిగినది.

## పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలే శ్రీ రామ రక్ష

**- కేంద్ర వైఖరికి నిరసనగా జూలై 9న దేశవ్యాప్త సమ్మె**

**-సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ పిలుపు**

**మందమర్రి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్.**

బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని పోరాటాల ద్వారా కార్మిక వర్గం సాధించుకున్న 44 కార్మిక చట్టాలే శ్రీ రామ రక్ష అని, కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ జూలై 9న జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టియుసి సెంట్రల్ కార్యదర్శి కాంపెల్లి సమ్మయ్య, సిఐటియు ఎస్ నాగరాజ గోపాల్, టీబీజీకేఎస్



మేడిపల్లి సంపత్, ఇఫ్టు నాయకులు సంపత్ లు మాట్లాడుతూ కార్మికులు సుదీర్ఘ కాలం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక చట్టాలను రద్దు చేయడంతో, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడానికి సిద్ధమైందని, ఇదే జరిగితే కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను మన సింగరేణిలో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులతో పాటు సింగరేణి వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అన్ని వర్గాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జేఏసీ కార్మిక సంఘాలు ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, టిబిజికేఎస్, జి ఎల్ బి కే ఎస్ (ఇఫ్టు) సంఘాల నాయకులు సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాధుని సుదర్శన్, సివి రమణ, పెద్దపెల్లి బానయ్య, ముల్కల పల్లి వెంకటేశ్వర్లు, శంకర్ రావు, మిట్ట సూర్యనారాయణ, దార బిక్షపతి, పానుగంటి వెంకటస్వామి, రామగిరి రామస్వామి, ఐలయ్య, వీరారెడ్డి, తిరుపతి, అన్ని గనులు, డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ గీత కార్మికుడు

**రామకృష్ణాపూర్, జులై 02, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ శివాజీ నగర్ చెందిన బొమ్మ భూమయ్య



గౌడ్ ( 54) అనే గీత కార్మికుడు బుధవారం తాడిచెట్టు ఎక్కి కిందికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తన కాలికి ఉన్న మోకు జారడంతో



తన వెనుక ఉన్న కవచాలు తన ఎడమ చేయికి బలంగా చీరకపోవడం అధిక రక్తస్రావం జరిగి ప్రాణాల నుండి బయటపడడం జరిగిందనీ ప్రభుత్వం తరపున తనకు సహాయం చేయాలని వేడుకుంటున్నాడు.

# బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**బెల్లంపల్లి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్:** జాతీయ డాక్టర్స్ దినోత్సవ వేడుకలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళ వారం సాయంత్రం కార్మిక నేత డీ.ఆర్ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎం. మధు కుమార్ ను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కరోనా సమయంలో జిల్లాకు చెందిన వారిని ఇక్కడి వైద్యులు, వైద్యాధికారులు కరోనా మహమ్మారితో అల్లాడిన వారిని ఆదరించి కాపాడిన వైద్యులు ఈ ఏరియా ఆసుపత్రికి చెందిన వారు కావడం గొప్ప విషయం అన్నారు. కరోనాతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడి గొప్ప వైద్యులుగా పేరుగాంచారన్నారు. వైద్యులు లేకపోతే సమాజ మనుగడ సాధించలేదన్నారు. ఉద్యోగంలైనప్పటికీ సేవాభావంతో అంకిత భావంతో వైద్య వృత్తిని చేసిన వారే నిజమైన వైద్యులన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, అసిస్టెంట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, ఆస్పత్రి ఫిట్ సెక్రటరీ డీ ఆర్ శ్రీధర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పుట్ట శ్రీనివాస్, స్టాఫ్ నర్సు దాసరి జ్యోతి, కార్మిక నాయకులు మంతెన రమేష్,అక్కేపల్లిబాపు, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ సత్తా రాష్ట్రవ్యాప్త ఆరోగ్య సర్వే

**- బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తి స్థాయి వైద్యులు, సిబ్బందిని నియమించాలి - లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తెలంగాణ**

**- ఆంధ్ర రెండు రాష్ట్రాల సమన్వయకర్త కే.రామ్మోహన్ రావు**

**బెల్లంపల్లి, జులై 02, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యాల మెరుగు కొరకు వీటిపై



ప్రజలకు నమ్మకం పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎఫ్ డీ ఆర్) తెలంగాణ,ఆంధ్ర రెండు రాష్ట్రాల సమన్వయ కర్త కే. రామ్మోహన్ రావు అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ లోని పట్టణ ఆరోగ్య కేంద్రం, తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోనీ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలను సంస్థ ప్రతినిధులు సుమేధ, లిఖిత, ఉదయ్ కుమార్, మహేందర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించేందుకు పాలక ప్రభుత్వం చర్యలు



తీసుకునే విధంగా రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నల్గొండ, కరీంనగర్ ,వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా క్షేత్రస్థాయి నుంచి, డివిజన్, జిల్లా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శిస్తు సమస్యలను గుర్తించి వాటిపై నివేదిక తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రుల్లో నెలకొన్న సౌకర్యాలు, కావాల్సిన వసతులపై నివేదిక తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారీగా ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో క్యాడర్ స్ట్రెంత్ జీవో ను ప్రభుత్వం జారీ చేసే విధంగా, ఏరియా ఆసుపత్రి స్థాయికి సరిపడా వైద్య నిపుణులను సిబ్బందిని, సిటీ స్కానింగ్, ఎమ్మారై స్కానింగ్ ,బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు వంటి ప్రధాన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అంతే కాకుండా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అర కొర వసతులు ఉన్నాయని తాము గుర్తించినట్లు తెలిపారు.

**తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన**

## తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

**సిరికొండ, సూర్య మేజర్ న్యూస్**

జిఓ నెం 49ను తక్షణమే రద్దు చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు మడావి మనిరావు డిమాండ్ చేశారు. ఈ





మేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తుకారాంకి గిరిజన నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025మే 30 న తాడోబా అందేరి రిజర్వ్ ఫారెస్ట్ కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ తో కలుపుతూ కొమరం భీం జిల్లాలోని కాగాజ్నగర్, ఆసిఫాబాద్ పరిధిలో 334 గ్రామాలను గజిట్ లో పేర్కొంటూ తీసుకొచ్చిన జి ఓ నెం 49 వెంటనే రద్దు గ్రివరీ డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం భారత రాజ్యాంగంలో 5వ షెడ్యులు ప్రాంతంలో ఉండడంతో ఇక్కడ గ్రామ సభ, పేసా లాంటి గిరిజన చట్టలను విరుద్ధంగా జి.ఓ.నెం 49,తీసుకోరావడం భారత రాజ్యాంగని అవమానపర్చడమే నని పేర్కొన్నారు. తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట్నాక్ పుష్పలత, లక్ష్మణ్ ,లింబరావ్, గంగాధర్, ధర్మము,తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**జన్నారం, జూన్ 30, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం సాయంత్రం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా తోట లచ్చన్న, కార్యదర్శిగా ఎర్ర ప్రవీణ్, కోశాధికారిగా కామెరా ప్రేమ్ సాగర్, ఉపాధ్యక్షులుగా రామడుగుల రమేష్ రావు లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోర బ్రద్రేశం



ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్ కుమార్, క్యాబినెట్ సభ్యులు ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, జక్కు భూమేష్, అంజిత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన తోట లచ్చన్న మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధి కోసం అందరి సహకారంతో శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి అన్ని విధాలుగా ముందుకు తీసుకువెళ్తానన్నారు.


**అక్రమంగా పట్టుబడ్డ మద్యం**

## రోడ్ రోలర్ తో ధ్వంసం

**చింతలమానేపల్లి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్** ఎంపీ ఎన్నికలలో అక్రమంగా నిల్వ ఉంచిన







వదివేల బీర్ మద్యం సీసాలను జిల్లా ఎస్ పి కాంతిలాల్ పాటిల్ ఆధ్వర్యంలో రోడ్ రోలర్ తో చింతలమానేపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేసిన పోలీసులు. జిల్లా ఎస్ పి కాంతిలాల్ పాటిల్ వివరాల ప్రకారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని గూడెం మద్యం షాప్ పక్కన ఓ ఇంట్లో మహారాష్ట్ర బార్డర్ లోక్ సభ ఎన్నికల సమయంలో అక్రమంగా నిల్వ ఉంచిన 21.లక్షల 50 వేలు విలువగల అక్రమ మద్యంను బుధవారం చింతలమానేపల్లి స్టేషన్ ఆవరణలో ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. చట్ట విరుద్ధంగా అక్రమ మద్యంను అమ్మిన, నిల్వవ ఉంచిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎస్పీ బి. రామానుజన్, కౌటాల సిఐ ముత్యం రమేష్, ఎక్సైజ్ ఏ ఎస్ పి జ్యోతి కిరణ్ , ఎక్సైజ్ సిఐ రవి, ఎస్ఐ ఇస్లావత్ నరేష్, డిప్యూటీ తహసిల్దార్ మడావి దౌలత్, ఆర్ ఐ జాఫర్ అహ్మద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

**కాంగ్రెస్ బహిరంగసభ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

## తరలి రావాలి అత్రం సుగుణక్క

**ఉట్నూర్ ,జూలై 02 ,మేజర్ సూర్య న్యూస్:** హైదరాబాద్ జూలై 4న జరిగే రాష్ట్ర కాంగ్రెస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో రావాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గ్రామ స్థాయి పార్టీ శ్రేణులతో మేకం కావాలని ఉద్దేశంతో పార్టీ సభను నిర్వహించినట్లు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరు హాజరవుతారని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల పార్టీ పటిష్టత నాయకత్వం బాధ్యతల నిర్వహణ తదితర అంశాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ నేతలకు దిశ నిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.

**డి ఏ పి,యూరియా ఎరువులను**

## లింక్ పెట్టి అమ్మితే కఠిన చర్యలు

**బేల, జూలై 2, సూర్య మేజర్ న్యూస్ :** డి ఏ పి, యూరియా ఎరువులను లింకు పెట్టి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సాయి తేజ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారస్తులు రైతులకు డి ఏ పి, యూరియా బస్తాలను ఎలాంటి షరతులు లేకుండా అమ్మాలని సూచించారు. ఎవరైనా లింకులు పెట్టి ఎరువులను అమ్మితే రైతులు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వారిపై నోటీసులతోపాటు, లైసెన్స్ రద్దు చేసి క్రిమినల్ కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.



# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

## - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్,జూన్2,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను రూపు మాకెందుకే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్ సమావేశ మందిరంలో పోలీస్ సిబ్బంది మరియు బాలకార్మిక సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలల బాల్యం బడులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా, కర్షకులుగా కొనసాగరాదని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పనులలో ఉంచుతున్న హెూటల్లు, పెట్రోల్ బంకులు, ఇటుక బట్టీలు, దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా బాలలను పిల్లలను కార్మికులుగా వినియోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు ప్రతి ఒక్క ప్రదేశంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులను నిర్మూలించాలని సూచించారు. ముఖ్యంగా పట్టణంలో యాచకులుగా ఉన్న చిన్నారులకు పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారిని సంక్షేమ గృహాలకు లేదా బడులకు తరలించాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలోని ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారి పిల్లలు బాల కార్మికులుగా ఉన్నట్లయితే తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దాబాలలో ఎలాంటి పిల్లలు చిన్నారులు పనులలో ఉండకుండా పర్యవేక్షించాలని సూచించారు. సమిష్టి కృషితో విజయం సాధించవచ్చు అని బాల కార్మికుల వ్యవస్థను సమూలంగా శాశ్వతంగా నాశనం చేయవచ్చని ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో పనిచేసి రాష్ట్ర పోలీసు వ్యవస్థకు సహకరించి ఉత్తమమైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం రక్షించిన పిల్లలను ప్రస్తుతంగా వారు ఎక్కడున్నారు వారి పరిస్థితి ఏంటి అనేది ఆరా తీయమని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క శాఖ పిల్లలు బడులకు వెళ్లే విధంగా బాధ్యతను వహించాలని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ తరపు నుండి సిసిఎస్ బృందం షీ టీం బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇద్దరు సిఐలతో కూడిన ముస్కాన్ బృందం సంసిద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, సిఐ లు ఎన్ చంద్రశేఖర్, గున్వంత్ రావు పద్మ, అంజమ్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. మిల్కాసి డబ్ల్యూ సి చైర్మన్ వెంకట్ స్వామి సిడబ్ల్యుసి సభ్యులు సమీర్ ఖాన్, దశరథ్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలింగు, వినోద్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ కె వినోద్, మహిత ఎన్జీవో ప్రతినిధి శ్రీకాంత్, చైల్డ్ హెల్ప్ లైన్, డిసిపియు సిబ్బంది ఉన్నారు.




ఆదిలాబాద్ రిమ్స్ లో

# అరుదైన శస్త్ర చికిత్సలు

### - అన్నవాహిక క్యాన్సర్ ను తొలగించిన వైద్యులు
### - వివరాలు వెల్లడించిన రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

**ఆదిలాబాద్ ప్రతినిధి,జూన్ 2: సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో అరదైన శస్త్ర చికిత్సలు చేయడం



జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ అన్నారు. రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసి అన్నవాహిక క్యాన్సర్



ను తొలగించినట్లు బుధవారం రిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిమ్స్ డైరెక్టర్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా రిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని, తాజాగా నలుగురికి అన్నవాహిక క్యాన్సర్ ను తొలగించి ఘనత సాధించారని తెలిపారు. సర్జన్స్ డాక్టర్ జక్కుల శ్రీకాంత్, దేవిదాస్ టీం శస్త్ర చికిత్స చేయగా, డాక్టర్ బండారి నరేందర్ అనస్తీసియా టీం గంటల తరబడి తగిన మత్తును అందించడంలో సఫలమయ్యారని పేర్కొన్నారు. క్యాన్సర్ పేషెంట్ ఒక ఊపిరితిత్తులు స్తంభింప చేసి కడుపులో నుంచి ఏకంగా అన్నవాహికను తొలగించి, పెద్ద సంచిని అన్నవాయికగా మార్చి పేషెంట్ ను యధావిధి పరిస్థితికి తీసుకువచ్చారని అన్నారు. ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు ఈ ఆరు నెలల కాలంలో దాదాపు 600కు పైగా జరిగాయని తెలియజేశారు. మునుముందు అన్ని విభాగాలలో ఇలాంటి రేర్ సర్జరీస్ జరిగేలా కృషి చేస్తామని అన్నారు. కాగా డైరెక్టర్ ప్రోత్సాహంతోనే రేర్ సర్జరీలు చేయగలుగుతున్నామని వైద్యులు డాక్టర్ జక్కుల శ్రీకాంత్ తెలిపారు. ఈ సర్జరీలకు డాక్టర్ హిమాని, డాక్టర్ సతీష్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ విజయమోహన్, డాక్టర్ సత్యనారాయణ తోడుపాటును అందించారని అన్నారు. ఈ సమావేశంలో పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానంపై కంది శ్రీనివాస రెడ్డికి అభినందనలు తెలిపిన -టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకణ్ రెడ్డి

**ఆదిలాబాద్ జులై 2,సూర్య మేజర్ న్యూస్**

అన్నదానం మహా పుణ్య దానమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకణ్ రెడ్డి అన్నారు. బుధవరాం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఫౌండేషన్ ద్వారా మూడున్నరేళ్లుగా



చేపడుతున్న నిత్యాన్నదాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆకలి తీర్చుకోవడానికి వచ్చిన వారికి ఆయన స్వయంగా వడ్డన చేసారు. పేదల కడుపు నింపాలన్న పెద్ద మనస్సుతో కంది శ్రీనివాస రెడ్డి నిత్యాన్నదానం చేయడం అభినంద నీయమన్నారు. ప్రతిరోజూ ఎంతోమంది పేదల ఆకలి తీర్చుతూ నిత్యాన్నదాతగా పేరు సంపాదించుకున్నారన్నారు. ఒక మంచి ఆలోచనతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఇలా కంది శ్రీనివాస రెడ్డి సేవాకార్యక్రమాలతో ఆయన పేరు జిల్లా అంతటా చిరస్థాయిగా నిలిచి పోతుందున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గిమ్మసంతోష్ , పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్,మాజీ కౌన్సిలర్లు సందా నర్సింగ్, జఫార్ అహ్మద్,సుధాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు శాంతన్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, రావుల సోమన్న, మల్లయ్య యాదవ్,రాజేశ్వర్ ,శ్రీలేఖ, లతా, సోనియా మంథని, ప్రభావతి, ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

జన్నారం ఆశ్రమ పాఠశాలను

# సందర్శించిన ఎంపీడీవో

**జన్నారం, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల బాలుర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిలోకి వెళ్లి వండుతున్న కూరలు, భోజనాలను పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక వార్డెన్ గణేష్ ను ఆదేశించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి రేగొండ రాహుల్, పాఠశాల హెచ్ఎం శివరాజ, ఉపాధ్యాయులు ఉన్నారు.

## జీవో 49 ని రద్దు చేయాలి

### - తుడుం దెబ్బ నాయకుల డిమాండ్

**ఆదిలాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 49 ని వెంటనే రద్దు చేయాలని తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవో 49 ని వ్యతిరేకిస్తూ బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 49 జీవోతో ఆదివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు జీవో రద్దు చేస్తే వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. అడవిలో అమాయక ఆదివాసులే నివసిస్తారని ఇకనైనా వారి మనుగడను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జీవో రద్దు చేయాలని ఈనెల 3న ఉట్నూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ఈ సమావేశానికి ప్రజా సంఘాలు ఉద్యోగ సంఘాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కడప సోనేరావు కొలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

# డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ

**జన్నారం, జూన్ 02, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం మంచిర్యాల డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధాకర్ నాయక్ సందర్శించారు. ప్రస్తుత పరిస్థితులను స్థానిక వైద్యాధికారిని ఉమాశ్రీ, లక్ష్మీ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో గ్రామాల్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టిబి మరియు సికిల్ సెల్ సీజనల్ వ్యాధులపై ఓరియంటేషన్ ట్రైనింగ్ సుధాకర్ నాయక్ సిబ్బందికి ఇచ్చారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు, ఎం ఎన్ హెచ్ పి లు పాల్గొన్నారు.



# కేజిబివి పాఠశాలలో

### హెడ్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, జూలై 2, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ పోస్టుల కొరకు వంట విభాగంలో అనుభవం ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి ఎం దత్తు మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులై, సంబంధిత రంగంలో అనుభవం ఉండి, 18 నుండి 45 సంవత్సరంల లోపు మహిళలు మాత్రమే అర్హులని, దరఖాస్తు దారులు స్థానికులుగా నిర్ధారిస్తూ మండల తహసిల్దార్ జారీ చేసిన నివాస పత్రం కలిగి ఉండాలని సూచించారు. ఈనెల 2 నుండి 7వ తారీఖు వరకు మండల విద్యా వనరుల కేంద్రంలో ఫారం పూర్తి చేసి, అవసరమైన పత్రాలను జతపరచి సూచించిన గడువులోగా సమర్పించాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**వాంకిడి జులై 2,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురునూలే నారాయణ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్, దుర్గం జీవన్, నాగభూషన్, ఉప్రే ధర్మ , బిల్ కలెక్టర్ గోవింద్, కరోబారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.